www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 25 జూన్ 2025
5

బ్రౌన్ గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

ప్రజాశక్తి - కడప అర్బన్ : తాడిపత్రి పట్టణానికి చెందిన జి.శివయ్య 500 పుస్తకాలను మంగళవారం సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం పరిశోధకుల డాక్టర్. చింతకుంట శివారెడ్డి, సహాయకులు ఎన్.రమేష్ రావు, ఎం.మౌనికకు అందజేశారు. ఈ సందర్భంగా సంచాలకులు ఆచార్య జి.పార్వతి మాట్లాడుతూ వారు బహూకరించిన గ్రంథాల్లో తెలుగు వ్యాకరణ చంద్రిక, బృహదారణ్యకోపనిషత్, అమరకోశం, వేదాల వెలుగు, అన్నమాచార్య సంకీర్తనామృతం, హిందూ సంస్కృతి, ఐతరేయోపనిషత్, శ్రీకృష్ణ శతకం, మహాభారత వైభవం, బాల రామాయణం, శ్రీ లక్ష్మీ నిధి లాంటి విలువైన గ్రంథాలు ఉన్నాయన్నారు. పుస్తకాలను బహూకరించిన జి. శివయ్య, విజయదుర్గమ్మ ఆలయ మేనేజర్ మండల రామకృష్ణ, గజ్జల వినోద్ రెడ్డి, ఎ.అనిల్ కుమార్‌ను యోగి వేమన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య పుత్తా పద్మ అభినందించారు.

కార్పొరేట్ లాభాల కోసమే పని గంటల పెంపు

- కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి
- 25 నుంచి 28 వరకు సమ్మె నోటీసులు
- ఎఐటియుసి, సిఐటియు నాయకుల వెల్లడి

సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు, ఎఐటియుసి నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దుచేయాలని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని కోరుతూ జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఎఐటియుసి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎల్. నాగసుబ్బారెడ్డి, బి.మనోహర్ డిమాండ్ చేశారు. మంగళవారం హోచిమిన్ భవన్ లో సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ వారితో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సైతం మోడీ మతోన్మాద ప్రభుత్వం భారతీయ కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు బానిసలుగా మార్చేందుకు నాలుగు లేబర్ కోడ్లు తెచ్చిందని విమర్శించారు. ఈ లేబర్ కోడ్ల వల్ల కార్పొరేట్ లాభాలు పెరిగి, కార్మికులు ఏ హక్కులు లేని బానిసలుగా మారిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రానికి ముందుగాని, తర్వాత గాని వచ్చిన కార్మిక చట్టాలు ఏవి కూడా ఒకరి దయతో వచ్చినవి కాదని, వేలాదిమంది కార్మికులు తమ ప్రాణాలను త్యాగం చేసి సాధించుకున్న హక్కులని గుర్తు చేశారు. 4 లేబర్ కోడ్స్ అమలులో కార్మికులను కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు 10 గంటలు పని విధానం ముందుకు తెచ్చారని పేర్కొన్నారు. కరోనా సంక్షోభాన్ని, ఉగ్రవాద సంక్షోభ పరిస్థితులను మోడీ మతోన్మాద ఎజెండాను అమలుపరిచేందుకు, కార్పొరేట్ శక్తులను సంతృప్తి పరిచేందుకు వాడుకుంటుందని విమర్శించారు. ఇటువంటి కార్మిక, వ్యతిరేక ప్రజావ్యతిరేక, రైతు వ్యతిరేక విధానాలను సమ్మెల ద్వారా కట్టడి చేయాలని ప్రజావర్గానికి పిలుపునిచ్చారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకింగ్, ఎల్ఐసి, పోస్టల్, బిఎస్ఎన్ఎల్ పాల్గొంటున్నాయని, ప్రభుత్వ పథకాలలో పనిచేసే ఉద్యోగులు, అసంఘటిత కార్మికులు అందరూ కూడా సమ్మెను బలపరచడం ద్వారా మోడీ చంద్రబాబు కార్పొరేట్ మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.వేణుగోపాల్, కె.శ్రీనివాసులురెడ్డి, ఎఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కె.సి.బాదుల్లా, నగర కార్యదర్శి ఉద్దే మద్దిలేటి, సిఐటియు జిల్లా కోశాధికారి లక్ష్మీదేవి, సిఐటియు నగర అధ్యక్ష, కార్యదర్శులు చంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్ర్యం రాక పూర్వమే బ్రిటిష్ కాలంలోనే ప్రాణ త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ చట్టం-1926, వర్క్‌మెన్ కాంపెన్సేషన్ యాక్ట్-1923, వేతనాల చెల్లింపు చట్టం-1935తో సహా కనీస వేతనాల చట్టం-1948, బోనస్, గ్రాట్యుటీ, ఐపిఎఫ్, ఇఎస్ఐ వంటి 29 చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ గా మార్పివేసిందని అన్నారు. లేబర్ కోడ్‌ల వల్ల సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె నిర్వహించే హక్కును కార్మికులు కోల్పోతారని చెప్పారు. ఉద్యోగ భద్రత లేకుండా కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. మన రాష్ట్రంలో ఆప్కాస్ సంస్థను రద్దుచేసి ప్రయివేట్ ఏజెన్సీలకు కార్మికులను అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. మున్సిపల్, పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ పట్టణ అధ్యక్షులు పులి శాంప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షులు దియ్యా హరి, ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు, దియ్యా దేవమ్మ, కార్యదర్శులు బద్వేల్ ప్రవీణ్ కుమార్, నేటూరి పాలయ్య కోశాధికారి కాలువ శివకుమార్, కమిటీ సభ్యులు, ఇండ్ల చంద్రశేఖర్, కార్మికులు చంద్ర, రామయ్య, రామమూర్తి పాల్గొన్నారు.

బీమా చట్టాల సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నాం

- ఎల్ఐసి సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథ్‌రెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రభుత్వ రంగ సంస్థలను, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ జులై 9న దేశవ్యాప్త సమ్మెకు సిద్ధం కావాలని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కడప డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. అధ్యక్షుడు అవధాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక డివిజనల్ కార్యాలయం ఎదుట దేశవ్యాప్త పిలుపుమేరకు మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బీమా చట్టాల సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్నారని, దీనిని తాము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ఎల్ఐసిలో ప్రభుత్వ తన వాటాలను ఉపసంహరించుకునే కార్యక్రమం మరోమారు చేపట్టనుందని, దీనిని ప్రతిఘటిస్తున్నామని తెలిపారు. బీమా ప్రీమియంపై ప్రస్తుతం ఉన్న 18 శాతం జిఎస్‌టిని తగ్గించాలని కోరారు. 3,4 తరగతుల సిబ్బంది కోసం రిక్రూట్‌మెంట్ తక్షణం చేపట్టాలన్నారు. దేశంలో చాలా రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త పెన్షన్ విధానానికి స్వస్తిపలికి పాత పెన్షన్ విధానాన్ని అమలుకు సిద్ధపడుతున్నాయని, ఎల్ఐసిలో కూడా అందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. నిరసన కార్యక్రమంలో యూనియన్ నేతలు వసుధ, వాణిజాక్షమ్మ, కేపీఎస్ రాజా, అమీనా పర్వీన్, రత్న కిషోర్, శ్రీవాణి, శశికళ, కుమార్, రఘు, చిన్నయ్య, గౌస్, హనుమ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నిరసన

ప్రజాశక్తి -ప్రొద్దుటూరు : కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు బి.విజయ్ కుమార్ అన్నారు. రాష్ట్ర పిలుపులో భాగంగా మంగళవారం కార్మికులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆం/తీరింగ్ సెక్షన్ కార్మికుల వేతనాలు 36 జీవో ప్రకారం రూ.21000 నుండి రూ.24,500 పెంచి ఇవ్వాలని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలన్నారు. ఇంజినీర్ విభాగపు కార్మికులకు ప్రభుత్వం ఇచ్చే తల్లికి వందనం పథకం వారికి అమలు చేయాలని కోరారు. గత సమ్మె కాలపు 17 రోజుల సమ్మె ఒప్పందాల తక్షణమే అమలు చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 7 లక్షల ఇవ్వాలన్నారు. కార్మికుల పనిగంటలను ఎనిమిది నుంచి పది గంటలకు పెంచడం దుర్మార్గమని చెప్పారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ సెక్షన్ నాయకులు గంగాధర్ రెడ్డి వెంకటేశు బాలాజీ ఖాజా వరలక్ష్మి ఓబులమ్మ శివప్రసాద్ బాలాజీ చంటి శ్రీనివాసులు గురమ్మ సాల్మన్, రాఘవ పాల్గొన్నారు.

కమిషనర్‌కు సమ్మె నోటీసు

ప్రజాశక్తి- బద్వేల్ : కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు జులై 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనేందుకు మున్సిపల్ కమిషనర్ వి.వి నరసింహారెడ్డికి బద్వేలు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సమ్మె

బద్వేల్ : కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేస్తున్న కార్మికులు

ప్రొద్దుటూరు : కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలియజేస్తున్న కార్మికులు

పేస్ కళాశాలను మూసివేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రొద్దుటూరు పట్టణంలోని పేస్ కళాశాల ఇంటర్ విద్యా విధానాలకు వ్యతిరేకంగా, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతుందని, కళాశాలను మూసివేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎద్దు రాహుల్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్ఐఒ సుబ్బారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలోని పేస్ విద్యాసంస్థలు కళాశాలలో విద్య విధానాలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ప్రధానంగా పేస్ కళాశాల ఇంటర్ గుర్తింపు ఉన్నప్పటికీ ఐఐటి, మెడికల్ అకాడమీ పేర్లతో కళాశాలను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. కళాశాల బైపాస్ రోడ్డు పక్కనే ఎటువంటి నియమ నిబంధనలు పాటించకుండా నాలుగు అంతస్తుల భవనం నిర్మించారని తెలిపారు. అక్కడ చదివే విద్యార్థులకు సరైన తరగతి గదులు, ల్యాబ్ నిర్మాణం, ముఖ్యంగా విద్యార్థులకు పార్కింగ్ స్థలం లేదని చెప్పారు. దీని ద్వారా అక్కడ చదివే విద్యార్థులకు ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, కళాశాలను మూసివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రంపల్లి అజయ్, నాయకులు శీను పాల్గొన్నారు.

వైద్య శిబిరం నిర్వహిస్తున్న వైద్యులు

ఒంటిమిట్టలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - కడప అర్బన్

ఫాతిమా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్, హాస్పిటల్ కడప యాజమాన్యం సెక్రటరీ జవాద్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సల్మాన్ ఆధ్వర్యంలో మంగళవారం ఒంటిమిట్ట గ్రామంలోని ఉర్దూ స్కూల్ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన వైద్య శిబిరంలో స్థానిక ప్రజలకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, ఇఎన్‌టి, డెంటల్, చర్మవ్యాధులు, ఊపిరితిత్తులు, కంటి సమస్యలకు సంబంధించి స్థానికులకు వైద్య సేవలు అందించారు. ఒంటిమిట్ట మాధవరం పరిసర ప్రాంతాల ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో ఫాతిమా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్, హాస్పిటల్, వైద్య బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధికి అందరూ సహకరించాలి

ప్రజాశక్తి - వల్లూరు

మండలాభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులందరూ సహకరించాలని ఎంపిడిఒ రఘురాం తెలిపారు. మంగళవారం వల్లూరు ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి మల్లేశ్వరి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ మండల ప్రజలు అందరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. హౌసింగ్ అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విడుదలైన అదనపు ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని గృహ నిర్మాణాలు వేగవంతం చేసుకోవాలన్నారు. మండల అధికారులు ఆయా శాఖల గురించి సమావేశంలో వివరించారు. కార్యక్రమంలో మండల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటిస్తూ గదులు కేటాయించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆర్‌టిసి బస్టాండులోని గదుల విషయంలో ఉన్నతాధికారులు పేద, బడుగు, బలహీన వర్గాలకు తగిన న్యాయం చేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ రాయలసీమ డివిజన్ ఇన్‌ఛార్జ్ కమాల్‌బాష కోరారు. మంగళవారం ఈ సందర్భంగా కడప ఆర్‌టిసి బస్టాండు ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఆర్‌టిసి బస్టాండులోని గదుల విషయంగా టెండరు వేసినవారికి నియమ నిబంధనలు పాటిస్తూ గదులను కేటాయించాల్సి ఉందన్నారు. కడప ఆర్ఎం గోపాల్‌రెడ్డి తీరుతో పలువురు టెండరుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. స్రవంతి అనే దళిత యువతికి షాపు కేటాయించకుండా, సాక్షాత్తు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి ఆదేశాలు బేఖాతరు చేసేలా వ్యవహరించడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. జిల్లాలోని మరికొన్ని ప్రాంతాల్లో సైతం ఇలాంటి వ్యవహారాలు కొనసాగుతున్నాయన్నారు. చదువుకుని నిరుద్యోగులుగా ఉన్న వారి పట్ల ఆర్ఎం ఇలా వ్యవహరించడం ఏమాత్రం సరికాదన్నారు. లక్షలాది రూపాయల ఆదాయం వస్తున్న షాపుల నిర్వాహకులకు సరైన సదుపాయాలు కల్పించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా కిందిస్థాయిలో కల్పించుకుని న్యాయపరంగా దక్కాల్సిన రూములను ఆయా టెండరు దారులకు దక్కేలా ఆర్‌టిసి ఉన్నతాధికారులు చర్యలుచేపట్టాలని కోరారు. కార్యక్రమంలో పి. స్రవంతి, ఎస్.కదిరున్, భాగ్యమ్మ జోసెఫ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్నహ్యుమన్‌రైట్ రాయలసీమ డివిజన్ ఇన్‌ఛార్జి

తల్లిదండ్రుల అభిప్రాయాలను

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం : డిఇఒ

ప్రజాశక్తి - చాపాడు

చియ్యపాడు హరిజనవాడ, సిద్ధారెడ్డి పల్లె గ్రామాలలో పాఠశాల విలీనంపై తల్లిదండ్రుల నుంచి నిరసనలు వెలువడడంతో మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్ ఆ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 27 ప్రకారం 3,4,5 తరగతుల విద్యార్థులను మోడల్ పాఠశాలలో విలీనం చేశారన్నారు. ప్రస్తుతం విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు పంపమని నిరసన వ్యక్తం చేస్తుండటంతో వారితో చర్చించామని చెప్పారు. మోడల్ పాఠశాలలకు విద్యార్థులను పంపడం వల్ల అన్ని రకాల వసతులతో పాటు ప్రతి తరగతికీ ఒక ఉపాధ్యాయుడు అందుబాటులో ఉంటారన్నారు. పాఠశాలను గ్రామంలో కొనసాగించాలా లేక మోడల్ పాఠశాలలో విద్యార్థులను విలీనం చేయాలా అనేది తల్లిదండ్రుల చేతుల్లో ఉంటుందన్నారు. పాఠశాల కమిటీ, తల్లిదండ్రులతో కలిసి సమావేశాన్ని నిర్వహించుకుని నివేదికను తమకు అందజేస్తే అది ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు. అప్పటివరకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా పాఠశాలలను కొనసాగిస్తామని తెలిపారు. ప్రభుత్వం మెరుగైన విద్యను అందించే లక్ష్యంతో ఈ విధానాన్ని తీసుకువచ్చిందన్నారు. ఏ ఒక్క పాఠశాలను మూసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదన్నారు. తల్లిదండ్రులు అర్థం చేసుకొని విద్యార్థులను పాఠశాలలకు పంపాలన్నారు. కార్యక్రమంలో ఎంఇఒలు రవిశంకర్, వంశీకృష్ణ ,గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులతో మాట్లాడుతున్న డిఇఒ షంషుద్దీన్

గ్రామంలోనే పాఠశాలను కొనసాగించాలని వినతి..

సిద్ధారెడ్డి పల్లె గ్రామంలో పాఠశాలను 5 తరగతి వరకు కొనసాగించాలని గ్రామస్తులు మంగళవారం తహశీల్దార్ రమాకుమారి, ఎంపిడిఒ వీర కిషోర్‌కు వినతి పత్రం అందజేశారు.3,4,5 తరగతులను గ్రామంలోని ఉంచాలని వారు కోరారు.

క్రిమినల్ కేసు నమోదు చేయాలి

కబ్జాలపై కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న రామమోహన్

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప నగరం రామాంజనేయ పురంలో 424/4సి, 425 సర్వే నంబర్లలో ఉన్న కాలువను పూడ్చి వేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిన బాలాజీ డెవలపర్స్ యాజమాన్యం మీద క్రిమినల్ కేసు నమోదు చేయాలని సిపిఎం నగర కార్యదర్శి ఎ. రామమోహన్ డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని మృత్యుంజయకుంటలో ఉన్న సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలాజీ డెవలపర్స్ యాజమాన్యం అనాదిగా వస్తున్న వంకను మూసివేసి నీటి ప్రవాహం లేకుండా చేశారని ఆరోపించారు. దీనిపై గత వైసిపి ప్రభుత్వం, ప్రస్తుత టిడిపి ప్రభుత్వం పట్టించుకోకుండా యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. అధికార పార్టీ నేతలు కాలువకు అడ్డంగా కట్టిన గోడను తొలగించినా మళ్లీ ఆ కాలువకు అడ్డంగా గోడ నిర్మించారని అన్నారు. బాలాజీ డెవలపర్స్ యాజమాన్యంకు కార్పొరేషన్ అధికారులు ఏ రకంగా అనుమతులు మంజూరు చేశారని ప్రశ్నించారు. అది ప్రభుత్వ స్థలం అని, ఆ స్థలం ప్రయివేట్ వ్యక్తులకు ఎలా కట్టబెట్టారని ప్రశ్నించారు. ఆ కాలువకు ఇరువైపులా బఫర్ జోన్ కింద 10 అడుగుల స్థలం వదలాల్సి ఉందని, కాలువ 15 అడుగులు ఉండాలని, ఇవేవీ నిబంధనలు పాటించకుండా అధికారులు అనుమతులు మంజూరు చేయడం దుర్మార్గమన్నారు. అధికార పార్టీ నేతలు కూల్చిన గోడనే మళ్లీ కట్టారంటే బాలాజీ డెవలపర్స్ యాజమాన్యం ఎంత బరి తెగించిందో దీన్ని బట్టి అర్థమవుతుందన్నారు. దీనికి అధికార పార్టీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కాలువను మూసి వేయడం వల్ల సెంట్రల్ జైలు, మహిళా పాలిటెక్నిక్, అర్సీఎం చర్చి, పోలీస్ క్వార్టర్లలో ఇండ్లలోకి నీరు చేరుతుందన్నారు. బాలాజీ డెవలపర్స్ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి, అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఒక వైపు కాలువను పూడ్చి రియల్ ఎస్టేట్ చేస్తే మరో వైపు శ్మశాన వాటిక వెళ్ళే దారిలో 5 ఎకరాల ప్రభుత్వ స్థలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటే రెవెన్యూ అధికారులు ఎందుకు స్పందించడం లేదన్నారు. ప్రభుత్వ స్థలాలన్నీ ప్రయివేట్ వ్యక్తులకు కట్టబెట్టే పనిలో అధికార యంత్రాంగం మునిగి తేలుతున్నారని విమర్శించారు. దీన్ని బట్టి చూస్తే కాలువ ఆక్రమణ, ప్రభుత్వ స్థలాల కబ్జాలో రెవెన్యూ అధికారులు భాగస్వాములుగా ఉన్నట్లు కనిపిస్తోందన్నారు. కాలువ సక్రమంగా నీటి ప్రవాహం కిందికి వెళ్లేలా చూడాలని, కబ్జాలకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దస్తగిరిరెడ్డి, కామనూరు శ్రీనివాసులురెడ్డి, చంద్రారెడ్డి, నరసింహ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్

నేడు ప్రపంచ శాంతి కోసం వామపక్షాల నిరసన

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రపంచ శాంతికై వామపక్షాలు ఈ నెల 25న నిరసన కార్యక్రమం చేపట్టనున్నాయని వివిధ వామపక్ష పార్టీల నాయకులు పేర్కొన్నారు. మంగళవారం సిపిఎం జిల్లా కార్యాలయంలో కడప జిల్లా వామపక్ష పార్టీల ఐక్య కార్యచరణ కమిటీ సమావేశం బాదుల్లా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ వామపక్ష పార్టీల సమావేశం నిర్ణయాలు తెలియజేశారు. ప్రపంచ టెర్రరిస్టు దేశంగా ఐక్యరాజ్యసమితిచ్చే పిలవబడుతున్న ఇజ్రాయిల్, అమెరికా మద్దతుతో, పాలస్తీనా, ఇరాన్ పైన ఏకపక్ష యుద్ధం చేయటాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయని చెప్పారు. అమెరికా సామ్రాజ్యవాద వైఖరితో ఇజ్రాయులకు మద్దతుగా ఇరాన్ పై ప్రత్యక్ష యుద్ధానికి దిగడం అంతర్జాతీయ న్యాయ చట్టాలకు పూర్తిగా విరుద్ధమైన వైఖరిని విమర్శించారు. పాలస్తీనా, ఇరాన్‌లో మారణ హోమం చేస్తున్న ఇజ్రాయిల్‌ను అమెరికా బలపరచడం అప్రజాస్వామిక చర్య అన్నారు. అమెరికా సామ్రాజ్యవాదాన్ని నిరసిస్తూ, ఇజ్రాయిల్ మారణ హోమాన్ని ఆపాలని, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో, జిల్లా కేంద్రాలలో, ప్రపంచ శాంతి వర్ధిల్లాలని, అంతర్జాతీయ న్యాయ చట్టాలు కాపాడాలని, సామ్రాజ్యవాదం నశించాలని, తెలియజేస్తు దేశ ప్రజల నిరసనలు వెల్లు వెత్తుతున్నాయన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.రామ్మోహన్, వి.అన్వేష్, జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాసులు రెడ్డి, బి.దస్తగిరి రెడ్డి, ఆర్ఎస్‌పి జిల్లా కార్యదర్శి కె.సుబ్బరాయుడు, జిల్లా నాయకులు డి.గోపి, నరసింహారావు, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డబ్ల్యూ రాము, ఆర్ఎంపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.రమణయ్య, సిపిఐ (ఎంఎల్) లేబరేషన్ జిల్లా కార్యదర్శి బి.ఓబయ్య, సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్, ఆర్.ఎస్.పి, ఫార్వర్డ్ బ్లాక్, ఆర్ఎంపిఐ. వామపక్ష పార్టీల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

అప్రకటిత ఎమర్జెన్సీ పాలనకు 11 ఏళ్లు : కాంగ్రెస్

ప్రజాశక్తి - కడప : దేశంలో 2014వ సంవత్సరం మే నెలలో అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలోని ప్రభుత్వం అప్రకటిత ఎమర్జెన్సీనిఅమలు చేస్తూ ప్రజా కంటక పాలన కొన సాగిస్తోందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ విమర్శించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశాన్ని మతాల చిచ్చుతో విభజించిన ప్రధాని నరేంద్ర మోడీ దుష్ట పరిపాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలో మూడో విడత అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం యథేచ్ఛగా నియంతృత్వ పరిపాలన కొన సాగిస్తోందన్నారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ అతి కిరాతక పరిపాలన చేస్తున్నారని విమర్శించారు. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు. దేశ విధ్వంస రచనలో బిజెపి ప్రభుత్వంతో అంట కాగుతున్న ముఖ్యమంత్రి, డిప్యూటీ సిఎం ఇద్దరూ దోషులేనన్నారు.

విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి- కమలాపురం టౌన్ : దాతల సహకారంతో మదర్ థెరిసా సేవా సమితి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని తూర్పు గండ్లూరు కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం పలకలు, నోట్ బుక్స్, పెన్సిల్స్, బలపాలు కలర్ పెన్సిల్ పంపిణీ చేశారు. ముఖ్య అతిథులు కమలాపురం ఎస్‌బిఐ మేనేజర్ కె. లక్ష్మీనారాయణ. మదర్ థెరిసా సేవా సమితి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్, అంకిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విద్యార్థుల మధ్య గడపడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. ఎస్‌బిఐ బ్యాంకు తరుపున పేద విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.

చిత్తూరుపై కడప జట్టు విజయం

ప్రజాశక్తి - కడప

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎసిఎ సౌత్ జోన్ అండర్ -19 మల్టీ డే క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో నిర్వహించిన తొలి మ్యాచ్‌లో చిత్తూరు జట్టుపై 329 పరుగుల తేడాతో కడప విజయం సాధించింది ఈ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్ లో కడప జట్టు 399 పరుగులు చేసింది. చిత్తూరు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 97 పరుగులు చేసింది. కడప జట్టు రెండవ ఇన్నింగ్స్ లో 169 పరుగులు చేసింది. రెండు వికెట్లు నష్టానికి 12 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో చివరి రోజు బ్యాటింగ్ ప్రారంభించిన చిత్తూరు జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో 30.4 ఓవర్లలో 142 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. కడప జట్టులోని నాగకుల్లాయప్ప అద్భుతంగా బౌలింగ్ ప్రదర్శించి ఐదు వికెట్లు తీసుకున్నాడు. మరో బౌలర్ చరణ్ నాలుగు వికెట్లు తీసుకున్నాడు. కడప జట్టు 329 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. **డ్రాగా ముగిసిన నెల్లూరు, కర్నూలు మ్యాచ్..** కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో నెల్లూరు, కర్నూలు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఈ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్ లో నెల్లూరు జట్టు 464 పరుగులు చేసింది. కర్నూలు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 171 పరుగులు చేసింది. నెల్లూరు జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో 9 వికెట్ల నష్టానికి 415 పరుగులు చేసింది. ఆ జట్టులోని మన్విత్ రెడ్డి 106 పరుగులు (సెంచరీ) చేశాడు. తోషిత్ యాదవ్ 170 పరుగులు (సెంచరీ)చేశాడు. కర్నూలు జట్టు లోని కళ్యాణ్ 3, మల్లికార్జున 2, విఖ్యాత్ 2 వికెట్లు తీసుకున్నారు. అనంతరం బృందవ ఇన్నింగ్స్ ప్రారంభించిన కర్నూలు జట్టు చివరి రోజు ఆట ముగిసిన సమయానికి 9.0 ఓవర్లలో నష్టానికి 59 పరుగులు చేసింది. మ్యాచ్ డ్రాగా ముగిసింది.

ఐదు వికెట్లు తీసుకున్ననాగకుల్లాయప్ప

అనారోగ్యంతో విఆర్ఎ మృతి

ప్రజాశక్తి-అట్లూరు : మండలంలోని కమలకూరు రెవెన్యూ గ్రామ రెవెన్యూ సహాయకుడు (విఆర్ఎ) దారం పెద్ద గురవయ్య (53) ఇటీవల అనారోగ్యంతో పది రోజులుగా కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మరణించారు. మృతునికి భార్యతో పాటు ఒక కుమారుడు ఉన్నారు. ఆయన మృతితో కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోయింది. విఆర్ఎ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు నాగేశం విషయం తెలుసుకుని మృతదేహానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి రావాల్సిన రాయితీలు సకాలంలో అందించి మృతుని కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పించి ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

ఖాతాదారులను పట్టించుకోని బ్యాంకు అధికారులు

ప్రజాశక్తి కమలాపురం

కమలాపురంలోని పంజాబ్ నేషనల్ బ్యాంకు అధికారులు కస్టమర్ల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వివరాలు. బ్యాంకులోని అధికారులు ఖాతాదారులు ఏ పని మీద బ్యాంకుకు వచ్చినా సమయం వృథా చేస్తున్నారు. డబ్బులు కట్టినా రుణాలను క్లోజ్ చేయడానికి గంట సమయం పడుతుంది అని చెబుతున్నారు. రెండు గంటలు తరువాత వచ్చిన ఇంకా సమయం పడుతుంది అంటూ మూసాధోరణిలో వ్యవహరిస్తున్నారు. ఈ బ్యాంకులో ఇది కొత్తేమి కాదు రోజూ ఏదోఒక ఖాతాదారుడితో బ్యాంకు అధికారులు గొడవపడుతూనే ఉంటారు. బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం వల్ల ఉదయం వస్తే సాయంకాలం వరకు ఇక్కడే సమయం వృథా చేసుకుంటూ వేరే పనులు చేసుకోలేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇలాగే గోల్డ్ లోన్ కోసం వచ్చిన ఖాతాదారుడితో గొడవపడి ' నువ్వు నీ అకౌంట్‌లో ట్రాన్స్క్షన్ ఎక్కువగా చేశావు' అని చెప్పి అతని అకౌంట్‌ను హోల్డ్‌లో పెట్టారు. ఇప్పటికైనా బ్యాంకు ఉన్నత అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా చూడాలని ఖాతాదారులు కోరుతున్నారు.



ఎంపిడిఒ కార్యాలయం ఎదుట నిరసన చేస్తున్న ఉద్యోగులు

ఉద్యోగోన్నతులు కల్పించిన తర్వాతే బదిలీలు

ప్రజాశక్తి - వేంపల్లె

ఉద్యోగోన్నతులు కల్పించిన తర్వానే బదిలీలు చేపట్టాలని సచివాలయ ఉద్యోగుల సంఘం నాయకుడు కృష్ణారెడ్డి, కొత్తూరు కిరణ్ డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం జారీ చేసిన జిఒ5ను రద్దు చేయాలని కోరుతూ మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఎదుట గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు ధర్నా చేపట్టి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎంపిడిఒ కుళాయమ్మ, తహశీల్దార్ హరినాథ్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులకు సీనియారిటీ, రోస్టర్ జాబితా మేరకు ప్రమోషన్స్ కల్పించిన తర్వాతనే బదిలీలు చేయాలని కోరారు. బదిలీలకు సంబంధించి జారీ చేసిన జిఒ 5ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అమెండ్ చేసి విద్యార్హతను బట్టి ఉద్యోగోన్నతులు కల్పించాలని కోరారు. సచివాలయ ఉద్యోగుల బదిలీకి ఇచ్చిన జిఒలపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి అమలు చేయాలని కోరారు. రెండు రోజుల్లోగా స్పష్టత ఇవ్వకపోతే ఉద్యోగు లు పెన్ డౌన్, సమ్మె వంటి శాంతియుత నిరసన చేస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు వార్డు సెక్రటరీలు, అడ్మినిస్ట్రేషన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

దూసుకుపోలేకున్న డబుల్ ఇంజిన్ ప్రభుత్వం

- పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్రంలో కూటమికి చెందిన డబుల్ ఇంజిన్ సర్కార్ దూసుకుపోవడంలేదని పిసిసి అధికార ప్రతినిధి ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. స్థానికంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ కూటమి నాయకులు తమ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం దూసుకుపోతోందని అనడం హాస్యాస్పదమన్నారు. కూటమి ప్రభుత్వం అప్పుల్లో దూసుకుపోతోందన్నారు. అభివృద్ధిలో చతికిల పడిందని విమర్శించారు. అంకె వేసిందని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. 2023-24లో కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చిన గ్రాంట్ రూ.34,698 కోట్లు కాగా, 2024-25లో రూ.20,135 కోట్లు మాత్రమే వచ్చిందని చెప్పారు. కూటమి ప్రభుత్వ పాలనలో గ్రాంట్ రూ.14,563 కోట్లు తగ్గిందని తెలిపారు. సంజీవినీ వంటి ప్రత్యేకహోదా రాలేదన్నారు. జిఎస్‌టి వసూళ్లు అన్ని రాష్ట్రాల్లో పెరుగు తూంటే ఎపిలో తగ్గుతున్నట్లు చెప్పారు. ప్రజల్లో కొనుగోలు శక్తి తగ్గిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం పాలనలో రియల్ ఎస్టేట్ భారీగా పతన మైందని తెలిపారు. కూటమి విజయోత్సవ సభలో తొక్కి నార తీస్తాం వంటి వ్యాఖ్యలను ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మాట్లాడడం అనుచితమన్నారు. ఇకనైనా పవన్ తన మాట తీరు మార్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ సూచిస్తున్నట్లు చెప్పారు.

కూటమి ప్రభుత్వంలో ఎంపిపికే రక్షణ లేదు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

కూటమి ప్రభుత్వంలో ప్రొద్దుటూరు ఎంపిపికే రక్షణ కరువైందని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. రూరల్ పరిధిలోని దొరసానిపల్లె తన నివాసంలో మంగళవారం ఆయన విలేకరులతోమాట్లాడుతూ కొత్తపల్లి పంచాయతీలోని ఖాదరబాద్‌లో ఎంపిపి శేఖర్ యాదవ్ 489-2 సర్వే నంబర్‌లో 10 సెంట్లు స్థలాన్ని రూ.1.2 కోట్లకు కొనుగోలు చేశారన్నారు. 1982లో ఉప్పరపల్లికు చెందిన వీరారెడ్డి 35 ప్లాట్లతో ఒక వెంచర్ ఏర్పాటు చేశారన్నారు. చాలామంది చేతులు మారుతూ చివరగా గజ్జల భారతీదేవి నుండి శేఖర్ యాదవ్‌కు అమ్మారన్నారు. ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి అత్యంత ముఖ్య అనుచరులు దారా భాస్కర్‌రెడ్డి, బావమరిది కేశవరెడ్డి నుండి కొనుగోలు చేశారన్నారు. ఇంతలో వైసిపి నుండి టిడిపికి వెళ్లిన నాయకులు కౌన్సిలర్ మునీర్, కొత్తపల్లి సర్పంచ్ శివచంద్రారెడ్డి వారి అనుచరుల కన్ను ఈ ప్లాట్లపై పడి నకిలీ దస్తావేజులు పుట్టించి ఆ స్థలం మాదని ఎంపిపి, అతని భార్యపై దాడి చేశారన్నారు. ఎంపిపి పలుమార్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా టిడిపి నాయకులు సరైన పత్రాలు తీసుకరాలేక కేవలం సెటిల్‌మెంట్‌కే పిలుస్తున్నారని రాచమల్లు తెలిపారు. ఇంత అవినీతి జరుగుతున్నా ఎమ్మెల్యే అంటీఅంటనట్లు ఉన్నారన్నారు. ఎంపిపి స్థలానికే భద్రత లేకపోతే సామాన్య ప్రజలకు ఏం న్యాయం చేస్తారని విమర్శించారు. దీనిపై స్టాంపు, రిజిస్ట్రేషన్ ఐజికి ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఖాజామొద్దీన్, కౌన్సిలర్లు ఘర్షపాటి లక్ష్మీదేవి, ఎంపిటిసి ఓబయ్య, గోపవరం ఉపసర్పంచ్ రాఘవేంద్రరెడ్డి, నాయకులు అబ్దుల్, బండారు సూర్యనారాయణ పాల్గొన్నారు.

లక్షల మందికి అన్నదానం చేశా.. ఎవరి ఆస్తులూ లాక్కోలేదు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

కొనిరెడ్డి కుటుంబీకులు లక్షల మందికి అన్నదానం, వేల సంఖ్యలో బీదలకు పెళ్లిళ్లకు తాళిబొట్లు ఇచ్చాం తప్ప ఎవ్వరి ఆస్తులను ఆక్రమించలేదని కొత్తపల్లి సర్పంచ్, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కొర్రపాడు రోడ్డులోని ఆయన ఆయిల్ మిల్లులో విలేకరులతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అక్రమాలు సహించలేక వైసిపి నుండి నేనే బయటకు వచ్చానన్నారు. కౌన్సిలర్ మునీర్‌కు షరీఫ్ చిన్నాయన అవుతారని, ఆ గొడవ విషయంలో తనకు సంబంధమే లేదన్నారు. ఎంపిపి ఆ సమయంలో తాగి వచ్చి రాద్ధాంతం చేశాడే తప్ప టిడిపి నాయకుల తప్పులేదన్నారు. ఎంపిపిశేఖర్ యాదవ్ 2006లో నీ ఆస్తి ఎంత ఇప్పుడు నీ ఆస్తి ఎంత అని ప్రశ్నించారు. కొత్తపల్లె పంచాయతీ పరిధిలో నేను అవినీతి చేశానని తేల్చాలన్నారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో తన గెలుపును వైసిపి నాయకులు ఎవరూ ఆపలేరన్నారు. కొత్తపల్లి పంచాయతీ పరిధిలో ఎక్కడ అవినీతి జరిగిన చర్చకు తాను సిద్ధమన్నారు. కార్యక్రమంలో రాజుపాలెం మాజీ జెడ్పిటిసి భాస్కర్, టిడిపి నాయకుడు లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ప్రజాశక్తి - చాపాడు

విద్యుత్ సమస్యలు మండల పరిధిలో అధికంగా ఉన్నాయని, అధికారులు స్పందించి వెంటనే పరిష్కరించాలని ప్రజాప్రతినిధులు కోరారు.

భూసమస్యలపై తహశీల్దార్‌తో మాట్లాడుతున్న ఎంపిపి

ఎంపిపి టి. లక్ష్మమయ్య అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో విద్యుత్ సమస్యలు గత కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే పరిష్కరించాలన్నారు. సచివాలయాల్లో విద్యాశాఖ సిబ్బంది కూడా అందుబాటులో ఉండడం లేదని ఫిర్యాదు చేశారు. చియ్యపాడు, గాంధీనగరం, మడూరు, లక్ష్మీపేట గ్రామాలలో సమస్య అధికంగా ఉందని తెలిపారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో పచ్చిరొట్ట ఎరువులు సబ్సిడీతో రైతులకు అందించాలని ఎంపిపి కోరారు. మండలానికి 1200 క్వింటాళ్ల వరకు పచ్చిరొట్ట ఎరువుల అవసరం ఉందని, ఇప్పటివరకు కేవలం 150 క్వింటాళ్లు మాత్రమే ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. సిద్ధారెడ్డిపల్లి, చియ్యపాడు గ్రామాల్లో పాఠశాలలను కొనసాగించాలని అధికారులకు సూచించారు. పశువైద్య సిబ్బందిని గ్రామాల్లో అందుబాటులో ఉంచి పశువులకు వైద్యం అందించాలని కోరారు. తహశీల్దార్ రమాకుమారి మాట్లాడుతూ కొంతమంది రైతులకు సంబంధించి 6వ కాలంలో ప్రభుత్వ భూమి అని రావడంతో సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఆర్ఎస్ఆర్ ప్రకారం పట్టా ఉంటే వాటి వివరాలను ఉన్నతాధికారులకు పంపామన్నారు. చుక్కలు భూములు ఉన్న రైతులకు 1-బి పెండింగ్‌లో ఉందని తెలిపారు. సర్పంచులు, ఎంపిటిసి చాలామంది సభకు గైర్హాజరయ్యారు. అధికారులు కూడా సమావేశానికి రావడం వారి శాఖకు సంబంధించిన సమాచారాన్ని అందించి సమావేశం పూర్తి కాకుండానే వెళ్లిపోయారు. అధికారులను ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ముందుకు నడపాల్సిన ఎంపిడిఒ వీర కిషోర్ సమావేశం పూర్తిగా తనకు ఏమాత్రం పట్టనట్లు చరవాణితో కాలయాపన చేశారు. మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశాన్ని అధికారులు చిత్తశుద్ధితో నిర్వహిస్తే ఉపయోగంగా ఉంటుందని సమావేశానికి హాజరైన ప్రజా ప్రతినిధులు పేర్కొంటున్నారు. కార్యక్రమంలో సిడిపిఒ ముంతాజ్ బేగం, వైద్యాధికారి శివప్రసాద్ రెడ్డి, వ్యవసాయ అధికారి దేవి పద్మలత, ఎంఇఒ రవిశంకర్, పశువైద్యాధికారి మహమ్మద్ గౌస్, పిఆర్ ఎఇ చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో రైతు సేవా సహకార బ్యాంక్ భవనం

ప్రజాశక్తి - చాపాడు

అల్లాడుపల్లె రైతు సేవా సహకార సంఘం బ్యాంక్ భవనం శిథిలావస్థలో ఉంది. సహకార సంఘం బ్యాంక్‌లో 2,500 మందిపైగా రైతులు ఖాతాదారులుగా ఉన్నారు. రైతులకు వ్యవసాయ రుణాలు, దీర్ఘకాలిక రుణాలు అందిస్తూ ఏడాదికి రూ.10 కోట్ల వరకు లావాదేవీలు ఈ బ్యాంకు ద్వారా జరుగుతున్నాయి. ప్రస్తుతం ఈ బ్యాంకు భవనం శిథిలావస్థకు చేరడంతో సిబ్బందికి, రైతులకు ఇబ్బందికరంగా మారింది. బ్యాంకు ఆవరణలో ఒక గది గౌడన్‌కు అందుబాటులో ఉంది. ఈ గది కూడా పూర్తిగా దెబ్బతినడంతో విత్తనాలు, ఎరువులు నిల్వ ఉంచేందుకు అవకాశం లేదు. బ్యాంకు సిబ్బంది చిన్నపాటి మరమ్మతులు చేపట్టుకొని కార్యాలయాన్ని కొనసాగిస్తున్నారు. గతంలో పచ్చిరొట్ట ఎరువులు, క్రిమిసంహారక ఎరువులు, విత్తనాలు గౌడన్‌లో నిల్వ ఉంచి రైతులకు పంపిణీ చేసేవారు. సహకార సంఘం బ్యాంకు ఆవరణ చుట్టూ దుకాణాలకు స్థలాన్ని బడుగులకు ఇచ్చారు. బ్యాంకు స్థలంలో నూతన భవనాన్ని నిర్మించి దుకాణాలకు రూములు ఏర్పాటు చేస్తే సహకార సంఘం బ్యాంకు ఆదాయ మార్గం చేకూరుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సొసైటీ బ్యాంకు

దెబ్బతిన్న అల్లాడుపల్లె రైతు సేవా సహకార సంఘం బ్యాంక్ భవనం

నూతన భవనాన్ని దుకాణాలకు రూంలను ఏర్పాటు చేస్తే లాభసాటిగా సొసైటీ బ్యాంకు నడిచేందుకు అవకాశం ఉంటుంది.

మానవత్వం గురించి మాట్లాడే హక్కు జగన్‌కు లేదు

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

అధికారంలో ఉన్నప్పుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా అని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ప్రశ్నించారు. మానవత్వం గురించి మాట్లాడే హక్కు జగన్ దన్నారు. స్థానికంగా తన నివాసంతో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు జిఒ నెంబర్ ఒకటి తెచ్చినప్పుడు ప్రజాస్వామ్యం మరచి పోయారాని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఎవరినైనా పరామర్శించే హక్కు, ఏ ప్రాంతానికి వెళ్లాలన్నా ఎలాంటి ఆక్షేప న ఉండదన్నారు. కూటమి ప్రభుత్వం అక్రమ నిబంధనలు పెట్టి ఇబ్బందులు పెడుతోందని జగన్ పేర్కొనడం సరికాదన్నారు. జిఒ నంబర్ ఒకటి తెచ్చి చంద్రబాబు బెంగళూరు నుంచి కుప్పం వస్తూ ఉంటే కర్ణాటక సరిహద్దుల్లో పోలీసులు, అధికారులను అడ్డు పెట్టుకుని రానీయకుండా రాత్రంతా డ్రామా చేయడం సమంజసమా అని ప్రశ్నించారు. లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్రలో జిఒ నంబర్ ఒకటి ద్వారా మైకులు, కుర్చీలు లాక్కోవడం మరిచారా అన్నారు. చంద్రబాబును అక్రమంగా నంద్యాలలో అరెస్టు చేసి రాజమండ్రి తీసుకెళ్లినప్పుడు ఆయనను పరామర్శించేందుకు పవన్ కళ్యాకల్యాణ్ రోడ్డు మార్గాన వస్తుంటే మీ ప్రభుత్వంలో అడ్డుకోవడం సమంజసమా అని ప్రశ్నించారు. నువ్వు చేస్తే న్యాయం వేరే వాళ్లు చేస్తే అన్యాయమా అని సూటిగా ప్రశ్నించారు. సొంత కుటుంబ సభ్యులనే సరిగా చూసుకోలేని మీరు రైతులను, రాష్ట్ర ప్రజలను ఎలా పరామర్శిస్తావు.. ఏ విధంగా ఆదరిస్తావని ప్రశ్నించారు.

రైతులపై కూటమి నేతలు దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి - వేంపల్లె

పులివెందుల నియోజకవర్గంలోని రైతులపై కూటమి నేతలు దృష్టి పెట్టాలని పులివెందుల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ఎం.ధ్రువ కుమార్‌రెడ్డి సూచించారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల అభివృద్ధికి ఉద్దేశించిన రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, కృషోన్నత యోజనలను పులివెందుల అసెంబ్లీ నియోజక వర్గంలో సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రాయోజిత పథకాలు రైతుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసినవని తెలిపారు. సాంకేతికత, మార్కెటింగ్, నిల్వ గోదాములు, వ్యవసాయ యంత్రాల ప్రోత్సాహం వంటి కీలక అంశాలపై ప్రభుత్వ దృష్టి పెట్టాలని కోరారు. రైతుల నష్టాన్ని తగ్గించడానికి, వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి ఈ పథకాలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. జూన్ 21న రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.119 కోట్లు విడుదల చేసిందని, పులివెందుల నియోజకవర్గానికి ఎంత వచ్చిందో రైతులకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర పథకాల ప్రయోజనాలను ప్రజల వద్దకు చేర్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నారు. రైతులకు అండగా ఉండే ప్రభుత్వమే

విలేకరులతో మాట్లాడుతున్న ఎం.ధృవకుమార్‌రెడ్డి

నిజమైన ప్రజా ప్రభుత్వం అవుతుందని తెలిపారు. విలేకరుల సమావేశంలో వేంపల్లె, చక్రాయపేట మండలాల కన్వీనర్లు రామకృష్ణ, రామాంజనేయులురెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, కిసాన్ సెల్ నాయకులు బద్రీనాథ్, జిల్లా నాయకులు వేమా రాజా, తిరుమలశెట్టి వేమయ్య, రాఘవయ్య, ఉత్తన్న పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ధ్యేయం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ ధ్యేయమని జెడిఎ చంద్రా నాయక్ తెలిపారు. మండలంలోని అచ్చవెల్లి గ్రామంలో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమంలో ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జెడి మాట్లాడుతూ వారంలో రెండు రోజులు చొప్పున ప్రతి ఉదయం ఒక గ్రామం, సాయంత్రం మరో గ్రామంలో సమావేశాలు నిర్వహించి, ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పిస్తామన్నారు. ప్రతి రైతు ప్రతి పథకం నుంచి లబ్ధి పొందేలా అవగాహన కల్పించడమే పొలంపిలుస్తోంది కార్యక్రమ ఉద్దేశ్యమన్నారు. కంది పంట సాగు చేసే రైతులకు కందుల మినీ కిట్స్ పంపిణి చేశారు. ఎడిఎ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మినీ కిట్స్ తీసుకున్న రైతులు తప్పనిసరిగా పంట సాగు చేయాలన్నారు. ఎఒ చెన్నారెడ్డి పత్తి సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులను వివరించారు. **ముద్దనూరు :** అన్నదాతలకు చేయూత నిచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎఒ వెంకటకృష్ణారెడ్డి సూచించారు. కొలవలిలో ఎఒ ఆధ్వర్యంలో మంగళ వారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ద్యేయమన్నారు. ఇందులో భాగంగా వారంలో రెండు రోజులు ఒక్కో గ్రామంలో సమావేశాలు నిర్వహించి, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసే పంటల రకాల ఎంపిక, విత్తనశుద్ధి, విత్తనాల నాణ్యత ప్రమాణాలు, ఎరువుల వాడకం గురిం చి రైతులకు వివరించారు. వ్యవసాయ శాఖ ద్వారా లైసెన్స్ అనుమతి పొం దిన డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొను గోలు చేయాలన్నారు. బత్తాయి పంటలో అంతరపంటగా సాగు చేసిన చిక్కు డు పంటను పరిశీలించారు. రసం పీల్చే పురుగుల ఉధృతి నివారణకు తీసు కోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. రైతులు, సిబ్బంది పాల్గొన్నారు. **వేముల :**పత్తి పంటలో గులాబీ రంగు పురుగు, రసం పీల్చే పురుగుల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఎఒ జిపి ఓబులేస్ సూచించారు. మండలంలోని గొల్లల గూడూరు, పేర్నపాడు గ్రామ పంచాయతీల్లో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించి, రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ ఖరీఫ్ స్థితిగతులను తెలుసుకున్నారని తెలిపారు. పత్తిలో మెగ్నీషియం లోపం నివారణను మెగ్నీషియం సల్ఫేట్ పిచికారి చేయాలని వివరించారు. పత్తి పంటలో వేరుకుళ్లు తెగుళ్లను గుర్తిస్తూ వాటి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎఇఒ సురేష్, విఎఎ కృష్ణవేణి, చిన్న అంకిరెడ్డి, గొల్లల గూడూరు మాజీ సర్పంచ్ రవి శంకర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు. **లింగాల :** మారుతున్న ఆధునిక కాలంలో సాంకేతికను ఉపయోగించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు నూతన పద్ధతుల విధానంలో పంటలు సాగు చేసి రైతులు అధిక దిగుబడులు సాధించాలని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రా నాయక్ సూచించారు. మండల పరిధిలోని వెలిదండ్లలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో పులివెందుల వ్యవసాయ సంచాలకులు ప్రభాకరరెడ్డి, మండల వ్యవసాయాధికారి రమేష్, పశువైద్యాధికారి సుబ్బారాయుడు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మైదుకూరు ఎక్సైజ్ ఎస్ఐ జి.భారతి

మాదకద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి

- మైదుకూరు ఎక్సైజ్ ఎస్ఐ జి.భారతి

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్య నిరోధక వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మైదుకూరు ఎక్సైజ్ ఎస్ఐ జి. భారతి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. పట్టణాలకే కాదు, చిన్నచిన్న గ్రామాల వరకు మాదకద్రవ్య విని యోగం విస్తరించడం ఆందోళనకరమని అభిప్రాయపడ్డారు. గంజాయి, కోకైన్, హెరాయిన్, టొబాకో వంటి మాదక పదార్థాల వల్ల యువత తమ జీవితాలను నాశనం చేసు కుంటున్నారన్నారు. ఇవి వ్యక్తిగతంగాకాక సమాజానికే పెను ముప్పుగా మారుతున్నాయన్నారు. యువత ఇలాంటి మత్తు పదార్థాల నుంచి అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.నారాయణ రెడ్డి, ఆర్ఆర్‌సి కో-ఆర్డినేటర్ జి.అయ్యవారిరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పివి కృష్ణారెడ్డి, డాక్టర్ సి.నరసింహారావు, చిన్నరాయుడు, శ్రీనివాసులు అధ్యాపకులు పాల్గొన్నారు.

పిఎం సూర్య ఘర్ యోజనను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - వేంపల్లె

కేంద్ర ప్రభుత్వం రాయితీతో ఇచ్చే పిఎం సూర్య ఘర్ యోజనను గృహ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ ఎస్ఇ రమణ సూచించారు. స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో మంగళవారం కేజి సోలార్ సిస్టం ఇంటలేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు పిఎం సూర్య ఘర్ యోజన పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎస్ఇ రమణ మాట్లాడుతూ రూఫ్ టాప్ సోలార్ పవర్ నెట్ మీటరింగ్ సిస్టమ్ ద్వారా కరెంటు బిల్లును 90 శాతం తగ్గించుకోవచ్చు అన్నారు. ఇళ్లకు ఉచిత విద్యుత్తును అందించడం కోసం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పెట్టుకున్నట్లు చెప్పారు. ఈ పథకం కింద ఇళ్ల పైకప్పులపై సౌర ఫలకాలను ఏర్పాటు చేసుకోవడానికి సబ్సిడీ ఇస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డిఇ ప్రసాద్ రెడ్డి, ఎడిఎ నాగేంద్ర ప్రసాద్, కేజి సోలార్ సిస్టం సిస్టం కాంట్రాక్టర్ వెంకట రమణా రెడ్డి, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

జిల్లాలో రూ.600 కోట్లు బకాయిలు

జిల్లాలో రూ.600 కోట్లు గ్రామపంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పవర్ లిఫ్టింగ్ తదితర వాటి నుంచి విద్యుత్తు బకాయిలు ఉన్నాయని విద్యుత్ శాఖ ఎస్ఇ రమణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన వేంపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్నిరకాల వాటికి సంబంధించి రూ.21 కోట్లు మొండి బకాయిలు ఉన్నాయన్నారు. గత ఏడాది స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సుమారు రూ.700 కోట్లు వసూలు చేశామన్నారు. ఇంధన సర్దుబాటు ఛార్జీలతో వినియోగదారులకు అధిక బిల్లులు వస్తాయని చెప్పారు. ఈ బిల్లులు 2026 మార్చి వరకు కొనసాగుతాయన్నారు. స్మార్ట్ మీటర్ల వల్ల ఏ విధంగా కూడా అధిక బిల్లులు రావన్నారు. ఇఇ ప్రసాద్‌రెడ్డి, డిఇ నాగేంద్ర, ఎఇ ప్రవీణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదానం.. ప్రాణదానంతో సమానం

- ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ శ్యామలరావు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

తల్లి జన్మనిస్తే రక్తదాత పునర్జన్మ ఇస్తారని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవీన్ పేర్కొన్నారు. పులివెందుల ప్రాంతంలోని స్టేట్ బ్యాంక్‌ల మేనేజర్‌ల ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని స్టేట్ బ్యాంక్ (మెయిన్) చీఫ్ మేనేజర్ శ్యామల రావు, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నవీన్, డాక్టర్ రాజేశ్వరి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు దాదాపు 30 మంది రక్తదానం చేసిన ఆయా బ్యాంక్ మేనేజర్‌లు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందనలు తెలిపి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పులివెందుల టౌన్ శాఖ మైసూరారెడ్డి, జెఎన్‌టియు ఎస్‌బిఐ శాఖ నుండి పవన్‌కుమార్ రెడ్డి, కోమన్నూతల ఎస్‌బిఐ శాఖ నుండి ఓబులేసు, రక్తనిధి సిబ్బంది పాల్గొన్నారు.

వాహనదారులకు లైసెన్స్ తప్పనిసరి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలని ఎస్ఐ నారాయణ సూచించారు. స్థానిక పూలంగళ్ల సర్కిల్లో మంగళవారం ఆయన సిబ్బందితో కలిసి ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు. లైసెన్సులు లేని వారికి జరిమానా విధించారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదన్నారు. **సింహాద్రిపురం :** వాహనదారుడు తమ వాహనానికి సంబంధించిన రికార్డులను తప్పనిసరిగా కలిగి ఉండాలని ఎస్ఐ రవికుమార్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం పాతపల్లె క్రాస్ రోడ్‌లో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. రికార్డులేని వాహనాలకు జరిమానా విధించారు.

విద్యార్థులకు నగదు బహుమతి

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

మైదుకూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ట్రిబుల్‌ఐటి ప్రవేశ ఫలితాల్లో అద్భుత విజయాన్ని సాధించారని ప్రధానోపాధ్యాయులు ఎస్. గంగా భవాని దేవి తెలిపారు. ఎన్.చంద్రలేఖ, టి.ఫర్హానా ఆర్‌కే వ్యాలీ, ట్రిపుల్ ఐటీ ఇడుపులపాయలో ప్రవేశం సాధించడం గర్వకారణమన్నారు. పాఠశాల గణిత శాస్త్ర ఉపాధ్యాయులు కే.రాధా నరసింహ రాజు విద్యార్థినులకు ప్రోత్సాహకంగా ఒక్కొక్కరికి రూ.5,000 నగదు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న బద్వేల్ ఆర్‌డిఒ చంద్రమోహన్, అధికారులు

పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

మండలంలోని తోట్లపల్లె గ్రామ సమీపంలో నూతనంగా ఏర్పాటవుతున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహా గురుకులం పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని బద్వేల్ ఆర్‌డిఒ చంద్రమోహన్ ఆదేశించారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు పెండింగ్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఆ పనులను మంగళవారం ఆర్‌డిఒ చంద్రమోహన్ పర్యవేక్షించారు. వీరి వెంట పంచాయతీరాజ్, విద్యుత్ అధికారులు ఉన్నారు. పాఠశాలకు వెళ్లు నూతన రోడ్డు, మౌలిక వసతులను, విద్యుత్తు తదితర పనులను పరిశీలించారు. కార్యక్రమంలో పిఆర్ ఇఇ చంద్రశేఖర్, డిప్యూటీ ఇంజినీర్ మధు, డిప్యూటీ తహశీల్దార్ జాన్సన్, ఎలక్ట్రికల్ ఎఇ, మండల టిడిపి అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందికి వేతనాలు పంపిణీ

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె గ్రామపంచాయతీ పారిశుధ్య, వాటర్ స్కీమ్ సిబ్బందికి వేతనాలు పంపిణీ చేసినట్లు పులివెందుల డిఎల్‌పిఒ రమాదేవి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న 5 నెలల వేతనాలకు సంబంధించి రూ.41 లక్షల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇఒ లేకపోవడంతో సిబ్బందికి జీతాలు ఇవ్వలేదన్నారు. వేంపల్లెలో పారిశుధ్యం పనులు వేగ వంతంగా చేస్తున్నట్లు చెప్పారు. ఆయా ప్రాంతాల్లో అపరిశుభ్రత అనేది ఉంటే వెంటనే పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేయాలని సూచించారు. తాగునీటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు చర్యలు తీసుకొంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఇఒ మాధవరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ పెద్ద ఓబన్న

నిద్రపోతున్న మహిళ మెడలో గొలుసు చోరీ

ప్రజాశక్తి - వల్లూరు

వల్లూరు దళితవాడలో మంగళవారం తెల్లవారుజామున ఇంటి ప్రాంగణంలో నిద్రపోతున్న భూసిపాటి శ్యామల అనే మహిళ మెడలో నుంచి మూడు తులాల బంగారు గొలుసును దుండగులు అపహరించారు. స్థానికులు పోలీసుల వివరాల మేరకు.. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి ప్రాంగణంలోకి చొరబడి మహిళ నుండి బలవంతంగా గొలుసును తీసుకువెళ్లారు. ఎస్ఐ పెద్ద ఓబన్న ఘటనా స్థలానికి చేరుకొని విచారిస్తున్నారు. కడప నుంచి డాగ్ స్క్వాడ్ పిలిపించి దొంగలను వెతికే ప్రయత్నం చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాముకాటుతో మహిళ మృతి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

సింహాద్రిపురం ఎస్సీ కాలనీలో పాముకాటుతో ప్రమీల(57) మహిళ మృతి చెందింది. స్థానికులు బంధువుల కథనం మేరకు.. మంగళవారం తమ ఇంటి వద్ద బట్టలు ఆరేస్తుండగా పాము కాటు వేసింది. ఇది గమనించిన స్థానికులు పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రి తరలిస్తుండగా మార్గ మధ్యంలోనే ఆమె మృతి చెందింది. ప్రమీలకు మహేష్, పవన్, చిన్న అనే కుమారులున్నారు. ప్రమీల మృతితో కాలనీలో విషాదఛాయలు అల ముకున్నాయి.

ప్రమీల (ఫైల్‌ఫోటో)

మృతికి కారణమైన పాము

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT KADAPA

I.P. No. 06/ 2025

BETWEEN

Chintakayala Shaik Hajeeja Bhanu W/o. Chintakayala Shaik Madar Basha, Muslim, aged 50 years, Occupation: presently no occupation, resident of D.No. 5/50-a, Devalam Street, Main Bazaar, Vempalli- 516329 Kadapa Y.S.R District.

...Petitioner/Debtor

Vs

1. Udaygiri Shaheen Banu W/o Udaygiri Amjad Basha, aged about 45 years, Muslim, Occupation: House-wife, Resident of Door No. 18/106, Near Noor Jahan Theater, Vempalle 516329, Kadapa, Y.S.R District. Cell No.8074227878.
2. Bhanu D/o Silar Bee, aged about 40 years, Muslim, Garugu Street, Near Union Bank of India, Vempalli, Phone No. 7093855928
3. Mahenoor D/o Silar bee, aged about 41 years, Muslim, Occupation: Weekly Financer, Resident of Door No.13/362, Garugu Street, Vempalle-516 329, Kadapa, Y.S.R District. Cell No.8309505190.
4. B. Subbarao aged about 55 years, Hindu, Occu pation: Daily Financier, Cell No.9440883191
5. K.P Ramana Daily Financier, aged about 42 years, Hindu Occupation: Daily Financier, Market Street, Near old Noor Jahan Theatre, Vempalle Cell No.970305473.
6. Basheerun, aged about 60 years, Muslim, Door No. 12/175, Jandaman Street, Vempalle, Cell No. 9052160828
7. Mahaboob Chan W/o Baba Fakruddin, aged about 40 years, Muslim, House wife, Cell No. 9440774072
8. Haseena, M/o Shafiullah, aged about 65 years, Muslim, House wife, Matam Street, Main Bazaar, Vempalle, Cell No.7842744731.
9. Siva Reddy, Aged about 55 years, Hindu, Occu pation: Daily Financier, Gandhi Road, Near Tiru mala Theatre, Vempalle. Cell No.9490437172.
10.Shazu W/o Mahbasha, Muslim, aged about 58 years, House wife, Matam Street, Main Bazaar, beside Ammavarishala, Vempalle Cell No.779948314.
11.Atika, aged about 32 years, Muslim, House wife, Daily Financier, Near Ayesha Masjid, Main Bazaar, Vempalle, Cell No.9392443302.

...Respondents/Creditors

The address for the service of all notices on the petitioner is that of his Counsel Sri Shaik Arif, Kadapa and the address of the respondents shown above.